ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.05.2024 సమయం:07:05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఐదో దశ పోలిం గ్ జరిగే ఉత్తరప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో , వివిధ రాజకీయ పార్టీల ముఖ్యనేతలు, ఈరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.
2. ఐదో దశ ఎన్నికల ప్రచారంలో భాగంగా , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ఈరోజు ముంబైలోని శివాజీ పార్క్ లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తారు
3. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ , ఢిల్లీ ముఖ్యమంత్రి , అరవింద్ కేజ్రీవాల్ నిన్న సాయంత్రం అమృత్‌సర్ నుంచి పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.
4. మహిళల బాక్సింగ్ లో ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్ ఎలోర్డా కప్- 2024లో 52 కేజీల విభాగంలో ఫైనల్ లోకి ప్రవేశించారు.

**UP RALLIES:** ఐదో దశ ఎన్నికల్లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ముఖ్యనేతలు ఈరోజు ఉత్తరప్రదేశ్‌లో ప్రచారంలో పాల్గొంటారు. బీజేపీ సీనియర్ నాయకుడు, ప్రధాని నరేంద్రమోదీ వరుసగా రెండో రోజు ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారం చే స్తారు. బారాబంకి, ఫతేపూర్, హమీర్‌పూర్ నియోజకవర్గాల్లో జరిగే ర్యాలీల్లో ప్రసంగిస్తారు. నిన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ జువాన్ పూర్ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ.. సీఏఏ అనేది ప్రధానమంత్రి గ్యారెంటీకి ఒక గట్టి ఉదాహరణ అని, ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ హామీని బీజేపీ నిలబెట్టుకుంటుందని అన్నారు. గతంలో అభివృద్ధి అనేది పెద్ద నగరాలకే పరిమితమై ఉండేదని, ఇప్పుడు

పుణ్యక్షేత్రమైన అయోధ్య, కాశీ వంటి నగరాలలో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. అంతకుముందు నరేంద్రమోదీ అజాంఘడ్ జిల్లా లాల్ గంజ్లో ర్యాలీలో మాట్లాడుతూ.. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు ఒకే నాణెనానికి బొమ్మ, బొరుసు వంటి పార్టీలని ఆరోపించారు. ఈ రెండు పార్టీలు అబద్ధాలు చెబుతాయని, బంధుప్రీతి, అవినీతికి పాల్పడుతాయని విమర్శించారు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ రాయ్ బరేలిలో ఎన్నికల ప్రచారసభలో మాట్లాడారు. బీజేపీ చట్టవ్యతిరేక కార్యకలాపాలను, అరాచాకాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కూడా బండా సభలో మాట్లాడుతూ... కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాలు పీకల్లోతూ అవినీతిలో మునిగిపోయాయని ఆరోపించారు. కాగా ఈరోజు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ కూడా రాయ్‌బరేలీలో.. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో కలిసి ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తారు. అమేథీ నుంచి స్మృతి ఇరానీపై పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కిషోరి లాల్ శర్మకు మద్దతుగా అఖిలేష్ యాదవ్ , రాహుల్ గాంధీ ప్రచారం చే స్తారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ .. బలరాంపూర్ , బారాబంకి , లక్నో, అయోధ్యలో ప్రచారం చేయనుండగా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కూడా గైన్సా ది శాసనసభ స్థానానికి జరిగే ఉపఎన్నిక కోసం ప్రచారం నిర్వహి స్తారు. AIMIM అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ- అప్నదల్ కామరావాది అధినేత -పల్లవి పటేల్‌తో కలిసి కౌశాంబి జిల్లాలో ర్యాలీని నిర్వహిస్తారు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు నాలుగు దశల్లో 378 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 66.95 శాతం పోలింగ్ నమోదైంది.**(NSD)**

**PM SHIVAJI PARK RALLY(MUMBAI):** ఐదో దశ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ముంబైలోని శివాజీ పా ర్క్ లో భారీ ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌తో పాటు MNS అధిపతి రాజ్ థాక్రే, ఇతర సీనియర్ నాయకులు ఈ సభకు హాజరవుతారు. ముంబైలోని ఆరు పార్లమెంటరీ నియోజకవర్గాలకు సోమవారం నాడు పోలింగ్ జరుగుతుంది. ఈరోజు నరేంద్రమోదీ పర్యటన సందర్భంగా ముంబైలో ఉదయం 10 గంటల

నుండి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ముంబై ట్రాఫిక్ పోలీసులు తెలియజేశారు. **(NSD)**

**MUMBAI VOTING PREPARATION:** ముంబై నగరంలోని రెండు నియోజకవర్గాల్లో సోమవారం నాడు ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ముంబై సౌత్, ముంబై సౌత్ సెంట్రల్ ఓటర్లు అధిక సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి సంజయ్ యాదవ్ కోరారు. నిన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన.. నగరంలో 4లక్షల 90వేల 238 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అవసరమైన షెడ్లు, తాగునీరు, ర్యాంపులు తదితర సౌకర్యాలతో 2 వేల 520 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశామని, 15 వేల మంది పోలింగ్ అధికారులను నియమించామని , ఓటరు స్లిప్పుల పంపిణీ పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. సాక్ష్యం యాప్‌లో పేర్లు నమోదు చేసుకున్న సీనియర్ సిటిజన్లు , దివ్యాంగ ఓటర్ల కు తమ సంబంధిత బూత్‌లను సందర్శించి , ఓటు వేయడానికి అవసరమైన అన్ని సహాయాలు సహకారాలు అందిస్తామని యాదవ్ తెలిపారు.

**(NSD)**

**AAP:** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ , ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీ వాల్ నిన్న సాయంత్రం అమృత్‌సర్ నుంచి పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్‌తో కలిసి ఆయన అమృత్‌సర్ నగరంలో రోడ్ షో నిర్వహించి, రాష్ట్రంలోని 13 స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే పంజాబ్ వచ్చానని కేజ్రీవాల్ చెప్పారు. ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో జైలు లో ఉన్నప్పుడు సమావేశా ల్లో తాను పంజా బ్ ప్రజల గురించి ఎక్కువగా అడిగేవా డినని.. రాష్ట్రప్రజల ఆనందమే తనకు కావాలని కేజ్రీవాల్ చెప్పారు.

**(NSD)**

**INDIA GREEN HYDROGEN :** సంప్రదాయేతర ఇంధన వనరులను ఉపయోగించడం ద్వారా మన దేశ స్థాపిత విద్యుత్ సామర్థ్యం 2030 కల్లా 50 శాతం పెరుగుతుందని, కొత్త పునరుత్పాదక ఇంధన వనరుల కార్యదర్శి భూపేందర్ సింగ్ భల్లా అన్నారు. నెదర్లాండ్స్ లోని రొట్టేర్ డమ్ లో జరిగిన ప్రపంచ హైడ్రోజన్ సమ్మిట్ లో మాట్లాడుతూ ఆయన.. ప్రస్తుతం దేశంలో 43శాతం విద్యుత్ సామర్థ్యం సంప్రదాయేతర ఇందన వనరుల ద్వారానే ఉత్పత్తి అవుతుందని చెప్పారు. దేశ మౌళిక సదుపాయాల అభివృద్ధి, నైపుణ్యం గల సిబ్బంది వంటి అంశాలపై, దృష్టి కేంద్రీకరించడం ద్వారా ప్రపంచ హైడ్రోజన్ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటులో భారత్ కీలక పాత్ర పోషించగలదని భూపేందర్ సింగ్ స్పష్టం చేశారు. దేశీయ అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు భారత్, ఆకర్షణీయంగా మారిందని ఆయన అన్నారు. **(NSD)**

**KAVITHA:** ఢిల్లీ అక్రమ మద్యం విధానం కేసులో నిందితురాలు, బీఆర్ఎస్ నాయకురాలు కవిత దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్ పై వివరాలు అందజేయాలని , ఢిల్లీ హైకోర్టు సీబీఐకి నోటీసులు జారి చేసింది. తన అరెస్ట్ ను సవాల్ చేస్తూ , కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై విచారణ చేపట్టిన జస్టిస్ స్వర్ణకాంత్ శర్మతో కూడిన ధర్మాసనం సీబీఐని సమాధానం సమర్పించాలని కోరింది. ఈ కేసుతో పాటు మనీలాడరింగ్ కేసులో బెయిల్ పిటిషన్ విచారణను ఈ నెల24వ తేదీకి వాయిదా వేసింది. మద్యం కేసులో కవితకు, ఇతరులకు ప్రమేయం ఉందని ఆరోపిస్తూ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ గత వారం 7వ ఛార్జ్ షీట్ ను ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన సంగతి తెలిసిందే.**(DESK)**

**BOXING - ELORDA CUP :** మహిళల బాక్సింగ్ లో ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్ ఎలోర్డా కప్ 2024 లో 52 కేజీల విభాగంలో ఫైనల్ లోకి ప్రవేశించారు. కజఖస్థాన్ లోని అస్థానాలో నిన్న జరిగిన పోటీల్లో నిఖత్ జరీన్ - కజకిస్థాన్ కు చెందిన -టొమిరిస్ మైర్జాకుల్ పై 5-0 స్కోర్ తో విజయాన్ని నమోదు చేశారు. మరోవైపు 48 కేజీల విభాగంలో-

మీనాక్షి, 50 కేజీల విభాగంలో- అనామికా, 60 కేజీల విభాగంలో మనీషా ఫైనల్స్ కు తమ మార్గాన్ని సుగమం చేసుకున్నారు. **(NSD)**

**PM-SHIVAJI PARK RALLY :** With Mumbai all set to vote in the fifth phase of General Elections 2024, Prime Minister Narendra Modi will address a grand election rally at the city's iconic Shivaji Park on Friday. Chief Minister Eknath Shinde, Deputy Chief Ministers Devendra Fadnavis and Ajit Pawar along with MNS Chief Raj Thackeray and other senior leaders are expected to attend the rally. Mumbai has six parliamentary constituencies that will vote on Monday. The Mumbai Traffic Police has issued an advisory ahead of Mr. Modi's visit with traffic restrictions being in place from 10 am to midnight.

**MUMBAI- VOTING PREPARATION:** All preparations are in place to ensure peaceful voting in Mumbai City's two constituencies. District Election Officer Sanjay Yadav has urged the voters of Mumbai South and Mumbai South Central to come out in large numbers to participate in this festival of democracy. Addressing a press conference on Thursday, Mr. Yadav informed that the city has 24 lakh 90 thousand and 238 voters. He said two thousand and 520 polling booths have been set up with necessary facilities like sheds, drinking water, ramps, etc. He said that 15 thousand polling officers have been deployed and work to distribute voter slips is also going on. Mr. Yadav further informed that super senior citizens and divyang voters registered on Saksham app will be provided all necessary assistance so that they can visit their respective booths to vote. He added that 951 such voters have already exercised their franchise through home voting.

**UP RALLIES:** Star campaigners of different political parties will be in Uttar Pradesh today to campaign for next phase of elections. Senior BJP leader and Prime Minister Narendra Modi will campaign in Uttar Pradesh on the second consecutive day. Prime Minister and senior BJP leader Narendra Modi will address rallies in Barabanki, Fatehpur and Hamirpur constituencies today. The whole Gandhi family will also be in Raebareli today where Sonia Gandhi, Rahul Gandhi Priyanka Gandhi along with Samajwadi Party Chief Akhilesh Yadav will jointly address a rally. Akhilesh Yadav and Rahul Gandhi will also campaign in favour of Kishori Lal Sharma the congress candidate from Amethi who is contesting against Smriti Irani. Chief minister of Uttar Pradesh Yogi Adityanath will campaign in Balrampur, Barabanki, Lucknow and Ayodhya while Chief Minister of Madhya Pradesh Mohan Yadav will also campaign in Gainsadi assembly seat were bye elections will be held. AIMIM Chief Asaduddin Owaisi will hold a political rally along with Pallavi Patel, the President of Apna Dal Kamravadi in Kaushambi district. Meanwhile, a total of 378 seats have gone to polls so far with a voter turn out of 66.95 percent in the first four phases. Addressing a election rally in Jaunpur district of Uttar Pradesh, he said that earlier the development was restricted to big cities, but now a lot of development has taken place at religious places like Ayodhya and Kashi also. Earlier, addressing a political rally in Lalganj area of Azamgarh district, Mr Modi said that Samajwadi Party and Congress are two sides of the same coin, they both lie and indulge in nepotism and corruption. He attacked Congress and said that the former president of the party keeps on making negative comments on Ram temple. In Bhadohi rally, he said that the recent bumper voting in Srinagar elections reflects happiness of the people in the valley, and now the vote bank politics is going to end from Jammu and Kashmir. In his last rally in Pratapgarh district, Mr Modi attacked the alliance of Samajwadi Party and Trinmool Congress in state and said that Samajwadi party Chief Akhilesh Yadav

should ask Mamta Banerjee why she calls the people of UP and Bihar as outsiders in Bengal.Mr Modi will stay in governor house in Lucknow tonight and will address 3 more rallies in arabanki, Fatehpur and Hamirpur constituencies tomorrow. These rallies are being held in the onstituencies which will go for poll in 5th and 6th phase.On the other hand Congress General Secretary Priyanka Gandhi Vadra campaigned in Raebareli. Attacking on BJP she said that the saffron party is promoting lawlessness. Samajwadi party chief Akhilesh Yadav also attacked BJP in Banda and said that State Government and Central Government are deep neck in corruption. In another political rally in Fatehpur district, Mr Akhilesh Yadav said that the 140 crore people of the country are not going to give BJP more than 140 seats in this elections.**(NSD)**

**AAP:** The Aam Aadmi Party national convenor and Delhi chief minister Arvind Kejriwal kicks off party's loksabha election campaign from Amritsar last evening. Along with Punjab chief minister Bhagwant Singh Mann, he held a road show in Amritsar city and appealed people to make the Aam Aadmi Party win all the 13 seats of the state. He said that after coming out of jail, he immediately came to Punjab. During his jail meetings with CM Mann he used to ask about Punjab and its people the most. Your happiness is my utmost concern, he added further. **(NSD)**

**BOXING - ELORDA CUP:** In Women's Boxing, reigning world champion Nikhat Zareen registered an impressive 5-0 win over Kazakhstan's Tomiris Myrzakul to enter the women's 52kg final at the Elorda Cup 2024 in Astana, Kazakhstan, yesterday. Besides Nikhat, Minakshi in 48kg category, Anamika in 50kg and Manisha in 60kg category have also made their ways into the finals. **(NSD)**

**KAVITHA:** The Delhi High Court today issued a notice to the CBI on bail plea of Bharat Rashtra Samithi (BRS) leader Kavitha accused in the alleged excise policy scam. A bench of Justice Swarana Kanta Sharma also called for CBI's reply on writ petition filed by Kavitha challenging her arrest by the CBI and the subsequent remand in the corruption case. The matter will be taken up for further hearing on 24$^{th}$ of this month along with her bail plea in the money laundering case. Last week, the ED filed its seventh chargesheet before a Delhi court in connection with the money laundering case related to the alleged excise policy scam, naming Kavitha and others as accused. **(DESK)**